# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు 8


## హైడ్రా ఇప్పుడు చేస్తున్న పనులు.. నెక్స్ట్ వంద ఏళ్లకు ఉపయోగపడతాయి



హైదరాబాద్ పెన్ పవర్:శనివారం ( ఆగస్టు 23 ) మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో హైడ్రా కార్యాచరణపై కీలక వ్యాఖ్యలు చేశారు రంగనాథ్. హైడ్రా పై ప్రజలకు మరింత క్లారిటీ రావాలని.. హైడ్రా ఒకటి, రెండేళ్లకు పరిమితం కాదని అన్నారు. వందేళ్ళ ప్రణాళికతో ముందుకు వెళుతున్న

-4 లో

## అక్రమ రిజిస్ట్రేషన్‌ల వ్యవహారంలో...

# సబ్ రిజిస్ట్రార్‌పై వేటు..?



అక్రమ రిజిస్ట్రేషన్‌లపై ఆరోపణలు ఎదుర్కొంటున్న కుత్బుల్లాపూర్ ఎస్ఆర్‌వో అశోక్.. ఫైల్‌ఫోటో..

**22ఎ నిషేధిత జాబితాలో ఉన్న 2.39 ఎ. ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్..**

- బాచుపల్లిలో నయా భూదందాలో బడా కన్‌స్ట్రక్షన్ కంపెనీలు..
- అధికారులతో కుమ్మక్కై..! సీలింగ్ భూముల రికార్డులు తారుమారు..?
- తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు మటాష్..
- బాచుపల్లి సర్వే నెం.83 నిషేధిత ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఎస్ఆర్‌వో..!

-2లో

- కుత్బుల్లాపూర్ "ఎస్ఆర్‌వో" అశోక్‌పై విచారణ ముమ్మరం..!
- నేడో,రేపో, సస్పెండ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు పలువురి ఆరోపణలు..
- రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా రికార్డులు తారుమారు సాధ్యమేనా..?
- ఇందులో ఎస్ఆర్‌వో అశోక్ మాత్రమేనా..? రెవెన్యూ అధికారులు కూడా ఉన్నారా..?
- నియోజకవర్గంలో నిషేధిత జాబితాలోని భూములకు రక్షణ లేకుండా పోయింది..
- బహదూర్‌పల్లి సర్వే నెం.227 నిషేధిత జాబితాలో 353.35 ఎకరాల్లోనూ..
- పాతికేళ్ళుగా అటు హైకోర్టు పరిధిలో..! ఇటు నిషేధిత జాబితా 22ఎ..!
- నిషేధిత జాబితాలో ఉండగానే 227లో 200 ఎకరాలు ధరణీ రిజిస్ట్రేషన్‌లు.
- ఏం చర్యలు తీసుకున్నారో మేడ్చల్ జిల్లా కలెక్టర్ వివరిస్తారా..?

---

- నిర్మాణంలో ఉన్న భవనంలో నిబంధనలు పాటించక, తలకు బలమైన గాయం..
- తీవ్ర రక్తస్రావంతో మల్లారెడ్డి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతి..
- మృతుడు సూపర్‌వైజర్ అరవింద్ కుమార్ సొంతూరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం..
- భద్రతా చర్యలపై బిల్డర్ నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలిగొన్న నూతన భవనం..
- సూరారం పోలీస్ స్టేషన్‌లో మృతుని బంధువు ఫిర్యాదు..
- పోస్ట్‌మార్టమ్ నిమిత్తం బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు..
- కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధీర్ కుమార్ వెల్లడి..




మల్లారెడ్డి ఆసుపత్రి..

## మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో..!

# భవన నిర్మాణ కార్మికుడు మృతి..!



నిర్మాణంలో ఉన్న భవనంలో మృతి చెందిన అరవింద్ కుమార్.. ఫైల్‌ఫోటో..

**సూపర్‌వైజర్ తలపై నాల్గవ అంతస్తు పైనుండి పడిన ఐరన్ పైపు..!**

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 23: మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న నూతన భవనంలో ప్రమాదం..! నిబంధనలు పాటించక బిల్డర్ నిర్లక్ష్యంతో..! నిర్మాణ సంస్థకు చెందిన కార్మికుడి తలపై, 4వ అంతస్తు నుండి ఐరన్ పైపుపడి తలకు తీవ్ర రక్తస్రావం.. సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలోనే ఈ ప్రమాదం సంభవించడంతో అదే ఆసుపత్రిలో చికిత్స, తీవ్ర రక్తస్రావం కారణంగా మృతి.. ఈ ప్రమాద ఘటనను బయటకు రాకుండా మాజీ మంత్రి జాగ్రత్త వహించినట్టు వినికిడి.. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

-3లో

## రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్**

- కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కోరుకుంటున్నామని వెల్లడి
- యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నామన్న ఈటల రాజేందర్



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ఆయన మంత్రిని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కూడా

-4 లో

# అక్రమ రిజిస్ట్రేషన్‌ల వ్యవహారంలో...

# సబ్ రిజిస్ట్రార్‌పై వేటు..?



అక్రమ రిజిస్ట్రేషన్‌లపై ఆరోపణలు ఎదుర్కొంటున్న కుత్బుల్లాపూర్ ఎస్ఆర్‌వో అశోక్.. ఫైల్‌ఫోటో..

## 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న 2.39 ఎ. ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్..

- బాచుపల్లిలో నయా భూదందాలో బడా కన్‌స్ట్రక్షన్ కంపెనీలు..
- అధికారులతో కుమ్మక్కై..! సీలింగ్ భూముల రికార్డులు తారుమారు..?
- తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు మటాష్..
- బాచుపల్లి సర్వే నెం.83 నిషేధిత ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఎస్ఆర్‌వో..!

- కుత్బుల్లాపూర్ "ఎస్ఆర్‌వో" అశోక్‌పై విచారణ ముమ్మరం..!
- నేడో,రేపో, సస్పెండ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు పలువురి ఆరోపణలు..
- రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా రికార్డులు తారుమారు సాధ్యమేనా..?
- ఇందులో ఎస్ఆర్‌వో అశోక్ మాత్రమేనా..? రెవెన్యూ అధికారులు కూడా ఉన్నారా..?
- నియోజకవర్గంలో నిషేధిత జాబితాలోని భూములకు రక్షణ లేకుండా పోయింది..
- బహదూర్‌పల్లి సర్వే నెం.227 నిషేధిత జాబితాలో 353.35 ఎకరాల్లోనూ..
- పాతికేళ్ళుగా అటు హైకోర్టు పరిధిలో..! ఇటు నిషేధిత జాబితా 22ఎ..!
- నిషేధిత జాబితాలో ఉండగానే 227లో 200 ఎకరాలు ధరణీ రిజిస్ట్రేషన్‌లు.
- ఏం చర్యలు తీసుకున్నారో మేడ్చల్ జిల్లా కలెక్టర్ వివరిస్తారా..?

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఏక్షణాన జరిగిందో కానీ..!వేలకోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు దోపిడీకి గురవుతున్నాయి..! ముఖ్యంగా 22ఎ నిషేధిత జాబితాలోని భూములే లక్ష్యంగా కబ్జాలకు పాల్పడుతుండటం చర్చనీయాంశంగా మారింది.. రెవెన్యూ అధికారుల ఆధీనంలో ఉన్న భూ రికార్డులు తారుమారు ఎలా అవుతున్నాయి..? ఒకవేళ అదే జరిగితే..! సంబంధిత భూముల పరిరక్షణకై ఉన్న, రెవెన్యూ అధికారులపై చర్యలేవి..? తప్పుడు అధికారులను ఏరి వేయకపోతే, ప్రభుత్వ ఆస్తులకు భారీ నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు.. ఒక్కో అధికారికి ఒక్కో రాజకీయ నేతలు, ఒక్కో భూ కుంభకోణం వెనుక, అధికారులను ప్రోత్సాహించే వారిలో మంత్రులు..? నేతల మెప్పుకోసం ప్రభుత్వ భూములు కాజేసే అధికారులపై.. పాలకులు ఉక్కు పాదం మోపకపోతే, మిగిలేది బూడిదే.. తస్మాత్ జాగ్రత్త నిషేధిత జాబితాలో పెట్టిన బహదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమికి కూడా మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో నిరంతర ప్రక్రియగా అక్రమ రిజిస్ట్రేషన్‌లపై, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 23:



అక్రమ రిజిస్ట్రేషన్‌లపై గతంలో ఆకుల సతీష్ ఆద్వర్యంలో ఫిర్యాదు..

## ప్రభుత్వ భూములకబ్జాలపై ఆకుల సతీష్ నిత్య ఫిర్యాదులు..

కొందరు అక్రమార్కులు బాచుపల్లిలోని సీలింగ్ భూములపై కన్నేశారని..ఇలాగైనా ఈ భూములను కోట్టేయాలని ప్లాన్ చేస్తున్నారని.. ఆకుల సతీష్ టీమ్ అలుపెరుగని పోరాటాన్ని సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమే..! ఈ బాచుపల్లి ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్‌ల వ్యవహారం.. బాచుపల్లిలో 2.39 ఎకరాల ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్‌ల విషయంలో ఎస్ఆర్‌వో అశోక్‌పై విచారణ వేగవంతమైంది.. నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమిపై న్యాయపరమైన సమస్యలు తేలేవరకు రిజిస్ట్రేషన్ చేయొద్దని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు స్పష్టతను ఇచ్చారు.. ఇదే విషయాన్ని రిజిస్ట్రేషన్ శాఖ పోర్టల్లోనూ నమోదు చేసింది.. అయినప్పటికీ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్-1 అశోక్ బేఖాతర్ చేస్తూ..!. నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెంబర్ 83 కు సంబంధించిన భూమిలో 2.39 ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా 83/బి, గా రిజిస్ట్రేషన్ చేశారు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌ల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.. కొందరు అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూముల దందా రోజు రోజుకు మితిమీరి పోతోంది.. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి, మంత్రులను కలిసి ఫోన్‌లు చేయించడం.. ప్రభుత్వ భూముల్లో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టి, "సీఎంవో" ఆఫీస్ నుండి, సిఫార్సుల ఫోన్‌కాల్స్ అంటూ అధికారులు బరితెగించి సమాధానాలు, తీవ్ర విమర్శలకు దారితీస్తుంది..ప్రభుత్వ భూముల పరిరక్షణకు, నడుంబిగించిన, బాధ్యతగల వార్తా పత్రికలు, నిత్యం ఫిర్యాదులతో, కబ్జాలను కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్ళే సామాజిక వేత్తల పట్ల జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే.. ఈ భూ కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్‌లు.. ఒక్క కుత్బుల్లాపూర్ ఎస్ఆర్‌వో అశోక్ మాత్రమే కాదు.. రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఏ, విద్యుత్, ఈ నాలుగు శాఖల ప్రక్షాళన జరగక పోతే..! ప్రభుత్వ ఆస్తులు పరాధీనం కాకుండా ఆపలేరు..!

## 22ఎ నిషేధిత జాబితాపై నిర్లక్ష్యం..

సర్వే నెబర్ 83లో మొత్తం 17.5 ఎకరాల భూమి ఉంది. ఈ భూమితోపాటు 15,41,32, 131, 132 సర్వే నెంబర్‌లకు చెందిన 133 ఎకరాల భూమి నిషేధిత జాబితా(22ఏ) లో ఉంది. అయితే ఇవేమీ పట్టించుకోని సబ్ రిజిస్ట్రార్ సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేయడంతో.. ఓ నిర్మాణ సంస్థ అభ్యంతరం తెలుపుతూ, రిజిస్ట్రేషన్ శాఖకు ఫిర్యాదు చేశారు.. దీనిపై రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ విచారణకు ఆదేశించారు.. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు.. దీంతో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్‌పై ఇంకా విచారణ కొనసాగుతుందని, సస్పెండ్ చేసే అవకాశాలే ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లపై చట్టపరంగా చర్యలు తీసుకోబోతున్నట్లు సమాచారం... తదుపరి లావాదేవీలకు అవకాశం లేకుండా ఈసీలు నిలిపివేసి, విచారణ సాగుతుంది.. అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందని సమాచారం..,

- నిర్మాణంలో ఉన్న భవనంలో నిబంధనలు పాటించక, తలకు బలమైన గాయం..
- తీవ్ర రక్తస్రావంతో మల్లారెడ్డి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతి..
- మృతుడు సూపర్‌వైజర్ అరవింద్ కుమార్ సొంతూరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం..
- భద్రతా చర్యలపై బిల్డర్ నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలిగొన్న నూతన భవనం..
- సూరారం పోలీస్ స్టేషన్‌లో మృతుని బంధువు ఫిర్యాదు..
- పోస్ట్‌మార్టమ్ నిమిత్తం బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు..
- కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధీర్ కుమార్ వెల్లడి..




మల్లారెడ్డి ఆసుపత్రి..

# మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో..! భవన నిర్మాణ కార్మికుడు మృతి..!

## సూపర్‌వైజర్ తలపై నాల్గవ అంతస్తు పైనుండి పడిన ఐరన్ పైపు..!



నిర్మాణంలో ఉన్న భవనంలో మృతి చెందిన అరవింద్ కుమార్.. ఫైల్‌ఫోటో..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 23:** మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న నూతన భవనంలో ప్రమాదం..! నిబంధనలు పాటించక బిల్డర్ నిర్లక్ష్యంతో..! నిర్మాణ సంస్థకు చెందిన కార్మికుడి తలపై, 4వ అంతస్తు నుండి ఐరన్ పైపుపడి తలకు తీవ్ర రక్తస్రావం.. సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలోనే ఈ ప్రమాదం సంభవించడంతో అదే ఆసుపత్రిలో చికిత్స, తీవ్ర రక్తస్రావం కారణంగా మృతి.. ఈ ప్రమాద ఘటనను బయటకు రాకుండా మాజీ మంత్రి జాగ్రత్త వహించినట్టు వినికిడి.. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అరవింద్ కుమార్ (22) ఏడాది క్రితం జీవనోపాధికై హైదరాబాద్ నగరానికి చేరుకుని, కుత్బుల్లాపూర్ మండలం, 129 డివిజన్ సూరారం విలేజ్‌లో నివాసం ఉంటున్నాడు.. సమీపంలోనే భవన నిర్మాణ కార్మికుడిగా మల్లారెడ్డి ఆసుపత్రిలో నిర్మించే భవన నిర్మాణాల్లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నట్టు సూరారం ఎస్‌హెచ్‌వో సిఐ సుధీర్ కుమార్ తెలిపారు.. ఈ క్రమంలోనే ఈనెల 21న ప్రమాదం సంభవించి అరవింద్ కుమార్ మృతి చెందాడని, మృతుని కజిన్ (బంధువు) శివకుమార్ మొన్న 22న సూరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన సూరారం పోలీసులు, పోస్ట్ మార్టమ్ నిమిత్తం గాంధీ అసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం, బిల్డర్ నిర్లక్ష్యం,వెరసి అతిచిన్న వయస్కుడి ప్రాణాలు తీసాయి.. భవనం నిర్మాణంలో ఉన్నప్పుడు కనీస నిబంధనలు పాటించక పోవడం వల్లనే, సూపర్‌వైజర్ అరవింద్ కుమార్ మృతిచెందినట్లు స్పష్టమవుతుంది.. నిర్మాణ భవనంలో పరిశీలన, పర్యవేక్షణ సమయంలో ప్రతి కార్మికుడు, సూపర్‌వైజర్ తలకు హెల్మెట్ విధిగా ధరించాలి.. అయితే సంబంధిత బిల్డర్ సూపర్ వైజర్ అరవింద్ కుమార్‌ను, పనులు పరిశీలనకై పంపించే క్రమంలో, హెల్మెట్ లేకుండానే భవనంలోకి వెళ్ళగా ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వస్తుండగా..! ప్రమాదం 21న సంభవించగా..! తమ ఆసుపత్రి పేరు, ప్రఖ్యాతులు దెబ్బతినకుండా, 23 తేదీ వరకు గోప్యంగా ఉంచేందుకు మాజీ మంత్రి మల్లారెడ్డి తన పలుకుబడి ఉపయోగించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. 23న మీడియా ప్రశ్నించే వరకు సమాచారం బయటకు రాకపోవడంపై ఈ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదం సంభవించిన ప్రదేశంలో సూరారం పోలీసుల ప్రాథమిక దర్యాప్తు..



## బిల్డర్, ఆసుపత్రి యాజమాన్యంపై కేసు..

ఈ ప్రమాద ఘటనలో బిల్డింగ్ కాంట్రాక్టర్, మరియు మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి, ఎలాంటి భద్రతా జాగ్రత్త చర్యలు తీసుకోకపోవటం వల్లనే, సూపర్‌వైజర్ అరవింద్ కుమార్ మృతి చెందినట్లు, భావించిన మృతుని సోదరుడు (కజిన్) శివకుమార్ ఈ విషయంపై సూరారం పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు నమోదు చేసి మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపతకి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు..

## బిల్డర్ నిర్లక్ష్యమే..! మృతికి కారణం..?

మొన్న 22 ఆగష్టు 2025న శివకుమార్ అనే వ్యక్తి సూరారం పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు, తన కజిన్ బ్రదర్ అరవింద్ కుమార్ (22) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చి మల్లారెడ్డి ఆసుపత్రిలో కొనసాగే నిరంతర నిర్మాణాల్లో, భవన నిర్మాణ పనుల పరిశీలన విభాగంలో సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న తన సోదరుడు (బంధువు) తేదీ 21 ఆగష్టు 2025 నాడు మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ వెనకవైపు కొత్తగా నిర్మిస్తున్న, మరొక నూతన గర్ల్స్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో అతనిపై 4వ అంతస్తు నుండి పెద్ద కాంక్రీట్‌తో ఉన్న ఐరన్ పైపు ఒక్కసారిగా పైనుండి, అరవింద్ కుమార్ తలపై పడిందని..! దీంతో అతని తలకు బలమైన గాయంతో తీవ్రమైన రక్త స్రావం కాగా, అక్కడికక్కడే పడిపోయాడు.. వెంటనే అదే మల్లారెడ్డి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స పొందుతూ మొన్న 22న ఉదయం సుమారు 5 గంటలకు అరవింద్ కుమార్ చనిపోయినాడని వైద్యులు తెలిపినట్లు పోలీసులు మీడియాకు తెలియజేశారు..

## హైడ్రా ఇప్పుడు చేస్తున్న పనులు.. నెక్స్ట్ వంద ఏళ్లకు ఉపయోగపడతాయి

- మొదటి పేజి తరువాయి
సంస్థ హైడ్రా అని అన్నారు. హైడ్రా ఇప్పుడు చేస్తున్న పనులు.. నెక్స్ట్ వంద ఏళ్లకు ఉపయోగపడతాయని అన్నారు రంగనాథ్.

ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని... సీఎస్ఆర్ పేరుతో చెరువులను అక్రమించుకోడానికి ప్రయత్నం చేశారని అన్నారు. అలాంటి ఉద్దేశం ఉన్న వాళ్ళను రానివ్వడం లేదని అన్నారు రంగనాథ్. అన్ని సాంకేతిక ఆధారాలతో చెరువుల %ఖీూ% మార్క్ చేస్తున్నామని.. చెరువుల దగ్గర భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయని అన్నారు.

గత ఏడాది జూలై లో ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని.. జిహెచ్ఎంసి యాక్ట్ లో మార్పులు చేసి తమకు సంబంధించిన అధికారాలు కల్పించిందని అన్నారు.సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ భాగానే చేస్తున్నామని.. తమ వైపు తప్పు జరిగితే సమీక్షించుకుంటమని స్పష్టం చేశారు రంగనాథ్. హైడ్రాకు ప్రభుత్వం నుంచి చాలా సపోర్ట్ ఉందని.. సీఎం సహా ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు చాలా సహకరిస్తున్నారని అన్నారు. వరదల్లో కొన్ని ప్రాంతాల్లో సివెజ్ మురుగు వస్తుందని.. అలాంటి విషయాల్లో పరిష్కారం కోసం పని చేయడం ముఖ్యమని భావిస్తున్నామని అన్నారు. హైడ్రా కు డిజాస్టర్ మేనేజ్మెంట్ ముఖ్యమైన విషయమని.. పర్యావరణం పరిరక్షణ కోసం ఎక్కువ పనిచేస్తున్నామని అన్నారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులను చేస్తున్నామని.. వర్షం లేనప్పుడు హైడ్రా సిబ్బంది నాలాలు, మ్యాన్ హోల్స్ క్లీన్ చేయించడం జరుగుతుందని అన్నారు.చెరువుల్లో కూల్చివేతల సమయంలో చాలా ఆరోపణలు వచ్చాయని.. బతుకమ్మ కుంట, కూకట్ పల్లి చెరువులను బాగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఈ క్రమంలో అక్కడి వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.డిజాస్టర్ మేనేజ్మెంట్ లో, ఫోర్కాస్ట్ లో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు రంగనాథ్. 60నుంచి 65 శాతం చెరువులు మాయం అయ్యాయని.. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి.. వాటిని అడ్డుకోవాలని అన్నారు. %జూ=% కింద చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు రంగనాథ్. చెరువుల మాదిరిగా నాలాలు కబ్జాలు నిరోధించేందుకు వాటిని నోటిఫై చేస్తామని.. నాలాలు డెవలప్ చేయాలని ప్రభుత్వం డిసైడ్ చేసిందని.. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడ లేదని అన్నారు కమిషనర్ రంగనాథ్.

## రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలి

- మొదటి పేజి తరువాయికోరుకుంటామని అన్నారు. బీజేపీ ఎంపీలం అయినప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల ఆరోపించారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ. 5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కనీసం రూ. 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని విమర్శించారు. జవహర్ నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని అన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టి - చిన్నారుల భవిష్యత్తు కాపాడుదాం!





హైకోర్ట్ న్యాయమూర్తి పి. శామ్ కోషి

**ఎల్బీనగర్ పెన్ పవర్ ఆగష్టు 23:** రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైకోర్ట్ న్యాయమూర్తులు పి. శామ్ కోషి, అభినంద్ కుమార్ శవిలి మరియు చలపతి రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాన అతిథి పి. శామ్ కోషి మాట్లాడుతూ "బాల్యవివాహాలు కేవలం చట్టపరమైన సమస్య మాత్రమే కాదు, ఒక సామాజిక, మానవతా సమస్య కూడా. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాల వయస్సు నిండకముందే వివాహం జరపడం చట్టవిరుద్ధం. ఈ చెడు సంప్రదాయాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి" అని పిలుపునిచ్చారు. ఇతర న్యాయమూర్తులు కూడా బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, సమాజం కలిసికట్టుగా ఈ సమస్యను అరికట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, జన్మతః డయాబెటిస్‌తో బాధపడుతూ ఒక కాలిని కోల్పోయిన లికిత అనే బాలికకు వీల్‌చెయిర్ అందజేసింది. బార్ అసోసియేషన్ సభ్యులు రూ.25,000/- ఆర్థిక సహాయం కూడా అందించారు. ఆంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారా లీగల్ వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా అభినందన పత్రాలను న్యాయమూర్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, అదనపు కలెక్టర్, డీసీపీ ప్రవీణ్ కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇన్‌చార్జ్ సెక్రటరీ శ్రీవాణి మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.

# 2035లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్.. 2040లో చంద్రుడిపైకి మనిషి : ఇస్రో ప్లానింగ్ అదుర్స్ కదా...




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి. నారాయణన్ భవిష్యత్తులో చేయబోయే అంతరిక్ష కార్యక్రమాల గురించి కీలక ప్రకటనలు చేశారు. 2040లోగా భారత్ చంద్రుడిపై మనిషిని దించి, సురక్షితంగా తిరిగి తీసుకురావాలనే లక్ష్యాన్ని పెట్టుకుందని ఆయన తెలిపారు. అలాగే 2035లోగ భారతీయ అంతరిక్ష్ స్టేషన్ (BAS) పేరుతో ఒక స్పెస్ సెంటరుని స్థాపించనున్నట్టు చెప్పారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఈ విషయాలు వెల్లడించడం విశేషం. అయితే ఇస్రో ఛైర్మన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో మేము చంద్రయాన్-4 మిషన్, వీనస్ ఆర్బిటర్ మిషన్లను చేపట్టనున్నాము. నెక్స్ట్ జనరేషన్ లాంచర్ (NGL)కు ప్రధాని ఆమోదం తెలిపారు. 2035 నాటికి BAS అనే స్పెస్ సెంటరు ఏర్పాటు చేస్తాము. 2040 నాటికి భారత అంతరిక్ష కార్యక్రమం ప్రపంచంలో మరే ఇతర అంతరిక్ష కార్యక్రమానికి తగ్గని విధంగా ఉంటుంది అని అన్నారు. గగన్‌యాత్రిపై ఇస్రో ఛైర్మన్: కొద్దిరోజుల క్రితం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)కు వెళ్లిన శుభాన్షు శుక్లా విజయాన్ని గురించి కూడా మాట్లాడారు. మన స్వంత రాకెట్‌లో గగన్‌యాత్రిని పంపే ముందు వారిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపాలనేది ప్రధాని మోదీ ఆలోచన అని అన్నారు. ప్రధాని మోదీ శుభాన్షు శుక్లాను అభినందిస్తూ ఆక్సియమ్-4 మిషన్ విజయాన్ని ప్రశంసించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత జెండా ఎగరేసి ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశారని అన్నారు.

అయితే శుభాన్షు శుక్లా నాసా యాక్సియమ్-4 ( ) అంతరిక్ష యాత్రను పూర్తి చేసి జూలై 15న భూమికి తిరిగి వచ్చిన సంగతి మీకు తెలిసిందే. 41 సంవత్సరాల తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి భారతీయుడు కూడా ఈయనే. భారతదేశ మొట్టమొదటి హ్యూమన్ స్పెస్ మిషన్ అయిన గగన్‌యాన్ 2027లో జరగనుంది. ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, శుభాన్షు శుక్లా గగన్‌యాన్ మిషన్ కోసం ఎంపికైయ్యారు.

## చవితి రోజు ఇంట్లో వినాయకుడి పూజ ఈ టైంలోనే చేయండి.. అటూ ఇటూ వద్దు.. ఇదే మంచి సమయం



**హైదరాబాద్ పెన్ పవర్:**వినాయక చవితి వచ్చింది.. 2025, ఆగస్ట్ 27వ తేదీ బుధవారం దేశం మొత్తం గణేష్ పప్పా మోరియా అంటూ వినాయకుడి పూజ చేస్తారు.. కాకపోతే ఇక్కడ అందరికీ ఓ డౌట్ వస్తుంది. ఆగస్ట్ 26వ తేదీ మధ్యాహ్నం నుంచి ఆగస్ట్ 27వ తేదీ మధ్యాహ్నం వరకు చవిత తిథి ఉంది. 27వ తేదీ పండుగ చేసుకుంటున్నా.. ఏ సమయంలో పూజ చేయాలి.. మంచి కాలం ఏంటీ అనే సందేహాలు చాలా ఉన్నాయి. దీనికి పండితులు చెబుతున్న వివరాలు ఇలా ఉన్నాయి.

**చవితి తిథి ప్రారంభ సమయం : ఆగస్ట్ 26వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట 54 నిమిషాలకు**

**చవితి తిథి ముగిసే సమయం : ఆగస్ట్ 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల 44 నిమిషాలకు.**

మీరు ఇంట్లో వినాయకుడి పూజను 2025, 27వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల 06 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట 40 నిమిషాల మధ్య పూజను కంప్లీట్ చేయండి.

పంచాంగం ప్రకారం వినాయకుడు ఈ సమయంలోనే జన్మించాడని చెబుతున్నారు. ఈ సమయంలో గణేష్ పూజను ఇంట్లో చేసుకుంటే మంచి ఫలితం వస్తుంది చెబుతున్నారు పండితులు. ఉదయం 11 గంటలలోపు వినాయక పూజకు కావాల్సిన సామాగ్రి అంతా సిబ్బంది చేసుకుని.. వినాయకుడిని అలంకరించుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల తర్వాత పూజ ప్రారంభించాలని.. మధ్యాహ్నం ఒంటి గంట 40 నిమిషాలలోపు పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు పండితులు

## చెన్నూర్ SBIలో రూ. 13 కోట్ల 70 లక్షల స్కాం: ప్రధాన నిందితుడు ఇతనే

**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్ బీ ఐ బ్యాంకులో గోల్డ్ ఫ్రాడ్ పై ఆగస్టు 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు అధికారులు. బ్యాంకులో మొత్తంగా రూ. 12 కోట్ల 61 లక్షల విలువైన బంగారం, కోటి 10 లక్షల నగదు పోయినట్లు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు 10 మంది అనుమానితుల పైన కేసు నమోదు చేశారు పోలీసులు. ఉన్నతాధికారుల సూచన మేరకు నిందితులను పట్టుకోవడానికి స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు పోలీసులు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు. బ్యాంకు ఖాతాదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని బంగారం రికవరీకి చర్యలు తీసుకుంటున్నామని పట్టణ సీఐ దేవేందర్ చెప్పారు. ప్రధాన నిందితుడు బ్యాంకులో పనిచేసే క్యాషియర్ నరిగే రవీందర్ కీలకంగా వ్యవహరించారని పోలీసులు తెలిపారు.

మూడు నెలలకోసారి ఎస్ బీఐ ఉన్నతాధికారులు నిర్వహించే జనరల్ ఆడిటింగ్ ఆగస్టు 20 నుంచి చేపట్టగా బ్యాంకులో మోసం జరిగినట్టు గుర్తించారు. కస్టమర్లు లోన్ల కోసం కుదువ పెట్టిన బంగారాన్ని బ్యాంకు మేనేజర్, క్యాషియర్ కలిసి మాయం చేశారు. సమాచారం తెలియడంతో క్యాషియర్ నరిగే రవీందర్ తన కుమార్తె ఆరోగ్యం బాగాలేదని బ్యాంకు నుంచి వెళ్లిపోయాడు. మొదట రూ.3 నుంచి రూ.4 కోట్ల వరకు ఫ్రాడ్ జరిగి ఉంటుందని భావించారు. అయితే రూ. 12 కోట్ల 61 లక్షల విలువైన బంగారం, కోటి 10 లక్షల నగదు పోయిందని ఇవాళ బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో సుమారు 449 మంది కస్టమర్లు బంగారం తాకట్టు పెట్టి గోల్డ్ లోన్లు తీసుకోగా అందులో 402 మందికిపైగా గోల్డ్ మాయమైందని ఫిర్యాదు చేశారు.

# వీకెండ్ ఆదివారం.. ఇంట్లోనే గోంగూర చేపల పులుసు వండుకోండి..



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి ఇంట్లో సండే వస్తే నాన్ వెజ్ వండుకోవడం కామన్. చాలా మంది ఎక్కువగా చికెన్ లేదా మటన్ తెచ్చుకుంటారు. కొంతమందికి రొటిన్?గా చికెన్, మటనే తినడం బోర్ కొడుతుంది. అలాంటి వారు కొత్త రుచి కోసం వెంపర్లాడుతుంటారు. ఏదైనా కొత్త టెస్ట్ చేయాలని తహతహలాడుతుంటారు. చికెన్, మటన్ కాకుండా నెక్స్ట్ నాన్ వెజ్ ప్రియులకు టక్కున గుర్తు వచ్చేది వంటకం ఫిష్. నాన్ వెజ్?లో ఎన్ని వంటకాలు ఉన్న చేపల పులుసుకు ఉండే క్రేజ్ వేరే. ఇందుకోసమే ఫిష్ ప్రియుల కోసం ఓ కొత్త వెరైటీ తీసుకొచ్చాం. అదే గోంగూర చేపల పులుసు.

ఒక్కసారి ఈ గోంగూర చేపల పులుసు టెస్ట్ చేస్తే జీవితంలో ఆ రుచి మర్చిపోలేరంటే అతిశయోక్తి కాదు. చేపల పులుసులో కొద్దిగా గోంగూర వేస్తే ఇక ఆ పులుసును ఎవరైనా లొట్టలేసుకుంటూ తినాల్సిందే.. మరీ అంతటి కమ్మని రుచిగల గోంగూర చేపల పులుసును ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.. మీరు కూడా రేపు (2025, ఆగస్ట్ 24 ) మీ ఇంట్లో ఈ గోంగూర చేపల పులుసు ట్రై చేసి రొటిన్ చికెన్, మటనే కాకుండా ఈ ఆదివారం కొత్త రుచిని ఆస్వాదించండి.

**గోంగూర చేపల పులుసు తయారీకి కావాల్సినవి:**

చేప ముక్కలు –అరకిలో
అల్లం వెల్లుల్లి – ఒక టీ స్పూన్
ఉప్పు –తగినంత
పసుపు – కొద్దిగా
కారం – నాలుగు టేబుల్ స్పూన్లు
నూనె –సరిపడంతా
ఆవాలు, జీలకర్ర– ఒక్కోటి ఒక్కో టేబుల్ స్పూన్
ఎండుమిర్చి రెండు
ఉల్లిగడ్డ తరుగు –ఒక కప్పు
ఎర్ర గోంగూర – ఒక కట్ట
మెంతి పిండి –ఒక టీ స్పూన్
ధనియాలపొడి – ఒక టీ స్పూన్
గరం మసాలా – ముప్పావు స్పూన్
టొమాటో పులుసు –ఒక కప్పు
నీళ్లు – 350 ఎంఎల్
కొత్తిమీర తరుగు – కొద్దిగా

**తయారీ విధానం:** చేప ముక్కలను శుభ్రంగా కడిగి అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, ఉప్పు, పసుపు ముక్కలకు పట్టించాలి. ఒక కడాయిలో ముప్పావు కప్పు నూనె వేడిచేసి చేప ముక్కలు ఎర్రగా వేగించాలి. అదే కడాయిలో మరికొంచెం నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర వేగించాలి. తర్వాత ఉల్లిగడ్డ తరుగు మగ్గించాలి. తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేగించాలి. ఎర్ర గోంగూర వేసి మగ్గించాలి. తరువాత అందులో పసుపు, కారం, ఉప్పు, మెంతిపొడి, ధనియాలపొడి, గరంమసాలా వేసి కలపాలి. కొంచెం ఉడికాక టొమాటో పేస్ట్, నీళ్లుపోసి పులుసు ఉడికించాలి. తర్వాత చేపముక్కలు వేసి 20 నిమిషాలు పులుసులో మగ్గించాలి. చివర్లో కొత్తిమీర వేస్తే గోంగూర చేపల పులుసు రెడీ.

## ఎయిర్ టెల్ రీఛార్జ్ ప్లాన్లు మారాయ్.. రోజుకు 1.5 జీబీ డేటా కావాలంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎయిర్ టెల్ కొన్ని ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్లను అప్ డేట్ చేసింది. 249 రూపాయల బేసిక్ ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్?ను తొలగించిన ఎయిర్ టెల్ తాజాగా ఆరు 1.5 జీబీ డైలీ డేటా ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో కొన్ని ప్లాన్లు గతంలో ఉన్నవే అయినా కొన్ని అప్డేట్ చేయడం గమనార్హం. 28 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 1.5 జీబీ డేటా కావాలంటే ఇకపై ఎయిర్ టెల్ ప్రీపెయిడ్ యూజర్లు 349 రూపాయల ప్లాన్ తో రీఛార్జ్ చేసుకోవాల్సిందే. 1.5 జీబీ డైలీ డేటాతో 56 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ కావాలంటే 579 రూపాయలు, 60 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ అయితే 619 రూపాయలు, 77 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ 799 రూపాయలు, 84 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ 859 రూపాయలు, 90 రోజుల అంటే మూడు నెలల వ్యాలిడిటీతో రోజుకు 1.5 జీబీ హై స్పీడ్ డేటా ప్లాన్ అయితే 929 రూపాయలతో రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంది.ఎయిర్ టెల్?లో 1.5 జీబీ డైలీ డేటాతో మూడు నెలల వ్యాలిడిటీ లోపు అందుబాటులో ఉన్న ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్స్ అయితే ఇవే. ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్స్‌ను టెల్కోలు 2024లో 40 శాతం పెంచిన సంగతి తెలిసిందే. ఇలా పెరిగిన




టారిఫ్‌ల వలన లాంగ్ టైం కోసం రీఛార్జ్ చేసుకునే యూజర్లు, నెల వారీ రీఛార్జ్?కు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ఇలాంటి సమయంలో నెల వారీ ప్లాన్ ధరను 349 రూపాయలకు ఎయిర్ టెల్ పెంచడం గమనార్హం. 2019, అక్టోబర్‌లో ఎడ్జెస్టడ్ గ్రాస్ రెవెన్యూ(ఏజీఆర్)పై సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు వలన, టెలికాం కంపెనీలు రూ. 1.47 లక్షల కోట్ల బకాయిలను ప్రభుత్వానికి చెల్లించాల్సి వచ్చింది. ఈ భారాన్ని తగ్గించుకోవడానికి టెలికాం కంపెనీలు అప్పటి నుంచి టారిఫ్‌లను పెంచుకుంటూ వచ్చాయి. కరోనా టైంలో డేటా వినియోగం విపరీతంగా పెరిగింది. జియో ఇబ్బడిముబ్బడిగా డేటా ప్లాన్లను ప్రకటించడంతో ఎయిర్ టెల్ కూడా ఆ బాటలో నడవక తప్పలేదు. అయితే.. ఆ తర్వాత జియో కూడా యూజర్లకు షాకిచ్చింది. 2024లో రీఛార్జ్ ప్లాన్ల ధరలను అమాంతం పెంచేసింది. డేటా వినియోగానికి విపరీతంగా అలవాటు చేసి ఎంత ఖర్చు చేసైనా రీఛార్జ్ చేసుకోక తప్పని పరిస్థితులు తీసుకొచ్చింది. ఎయిర్ టెల్, జియో టారిఫ్ రేట్లు తట్టుకోలేక కొందరు బీఎస్ఎన్ఎల్?కు

మారిపోయారు. అయినప్పటికీ.. హై స్పీడ్ డేటాను అందించే విషయంలో బీఎస్ఎన్ఎల్ ఇప్పటికీ వెనకబడే ఉంది. అందుకే.. జియో, ఎయిర్ టెల్ ఇప్పటికీ ఇండియన్ టెలికాం రంగంలో అత్యధిక యూజర్లతో దూసుకుపోతున్నాయి.

## అనిల్ అంబానీ రిలయన్స్ కమ్యూనికేషన్ ఆఫీసులపై సీబీఐ సోదాలు.. స్టేట్ బ్యాంక్ రిపోర్టుతో..

**హైదరాబాద్ పెన్ పవర్:** కొన్ని వారాల కిందట అనిల్ అంబానీకి సంబంధించిన స్థలాలు ఆయన సంస్థల మాజీ ఉద్యోగులపై సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మరోసారి అనిల్ అంబానీకి సంబంధించిన ప్రాంతాలు, అలాగే రిలయన్స్ కమ్యూనికేషన్ ఆఫీసులపై సీబీఐ అధికారులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. బ్యాంక్ రుణాలకు సంబంధించిన మోసం విషయంలో ఈ సోదాలు జరుగుతున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే కేసుకు సంబంధించిన వివరాలను ప్రస్తుతం షేర్ చేయలేదు సీబీఐ అఫీషియల్స్. ఇటీవల ఈడీ అధికారులు కూడా అనిల్ అంబానీపై లుకౌట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అనిల్ అంబానీపై రూ.17వేల కోట్ల బ్యాంక్ రుణాల మోసానికి సంబంధించిన కేసు ముమ్మరంగా విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఫెడరల్ ఫైనాన్షియల్ ప్రోబ్ ఏజెన్సీ రిక్వెస్ట్ మేరకు ఈ నోటీసు జారీ అయ్యింది. ముందస్తు అనుమతులు లేకుండా దేశం విడిచి అనిల్ అంబానీ వెళ్లకుండా నిరోధించేందుకు దీనిని జారీ చేశారు దర్యాప్తు అధికారులు. ఈ నెల మ్మొదటి వారంలో అనిల్ అంబానీ దర్యాప్తుకు హాజరు కావాలని ఈడీ నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ప్రధానంగా కంపెనీ వ్యాపారాల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న అనిల్ అంబానీ సంస్థలు వాటిని తర్వాత ఇతర సంస్థలు వ్యక్తులకు మళ్లించి మోసానికి పాల్పడిందనే కేసు విషయంలో చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల కోట్ల రుణ మోసానికి సంబంధించి రిపోర్ట్ వెల్లడించిన తర్వాత సీబీఐ రంగంలోకి దిగటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ క్రమంలో మరోసారి అధికారులు అనిల్ అంబానీని విచారణకు పిలిచే అవకాశాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఇంటెల్ కంపెనీలో 10% వాటా దక్కించుకున్న ట్రంప్ సర్కార్..! ప్లాన్ ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇంటెల్ సీఈవో లిప్-బూ టాన్ ను రాజీనామా చేయమని కోరిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ఆ కంపెనీలో 10% వాటాను కొనుగోలు చేయబోతోందని ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందంలో అమెరికా ప్రభుత్వం ఇంటెల్ షేర్లలో 433.3 మిలియన్ షేర్లను 20.47 డాలర్ల చొప్పున కొనుగోలు చేసేందుకు దాదాపు 8.9 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం రూ.75వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడైంది. స్టాక్.. మార్కెట్ ధర కంటే సుమారు 4డాలర్ల తక్కువదిగా ఉంది. ఈ పెట్టుబడి భాగంగా 5.7 బిలియన్ డాలర్లు మాత్రం చిప్స్ అండ్ సైన్స్ యాక్ట్ ద్వారా గ్రాంట్స్ నుంచి వస్తుందని వెల్లడైంది. ఇక మిగిలిన3.2 బిలియన్ డాలర్లను రక్షిత చిప్ తయారీ కోసం అమెరికా ఇవ్వబడుతోంది. ట్రంప్ ఈ ఒప్పందాన్ని "అద్భుతమైన డీల్" అని అభివర్ణించారు. అలాగే లిప్-బూ టాన్ కూడా ఇంటెల్ లో కొనసాగుతారని చెప్పారు. ట్రంప్ గతంలో లిప్-బూ టాన్‌ను చైనా కంపెనీలకు అతని సంబంధాల కారణంగా కంపెనీ సీఈవో స్థానానికి అనర్హుడని విమర్శించిన సంగతి తెలిసిందే. కానీ ఇప్పుడు ఈ ఒప్పందం ద్వారా ప్రభుత్వం కంపెనీలో భాగస్వామిగా మారుతోంది.

ఇప్పటికే ఇటీవల సాఫ్ట్ బ్యాంక్ కూడా ఇంటెల్‌లో 2% వాటాను కొన్న సంగతి తెలిసిందే. ఇంటెల్ ప్రస్తుతం 20వేల ఉద్యోగులను తొలగించే ప్రణాళికలో ఉంది. ఇది కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న వ్యూహాత్మక తప్పుల పరిష్కారానికి భాగంగానే ఉంది. అమెరికా ప్రభుత్వం తాజా పెట్టుబడితో సంస్థ పాలనా హక్కులు పొందకుండా, కేవలం సంస్థ అభివృద్ధికి మద్దతుగా ఈ పెట్టుబడిని పెట్టిందని తెలుస్తోంది. దీని ప్రధాన ఉద్దేశ్యం దేశంలో సాంకేతిక విద్యుత్ చిప్ ఉత్పత్తిని పెంచడం, అమెరికాకు గ్లోబల్ సాంకేతిక ఆధిక్యతను కొనసాగించడమే. ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో టెక్ పరిశ్రమపై ప్రభుత్వం ప్రో-చైనా వ్యతిరేక చర్యలకు ముందడుగు తీసినట్లు తెలుస్తోంది.

## :9టూ5 ఉద్యోగం చేస్తూనే.. రోజుకు10 వేల అడుగులు ఇలా వేయొచ్చు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిరోజూ వాకింగ్ మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని డాక్టర్లు చెబుతుంటారు. ప్రతి ఒక్కరూ రోజు ఎంతో కొంత దూరం నడవాలని సూచిస్తుంటారు. అయితే హెల్త్ అవేర్ నెస్ ఇటీవల కాలంలో ఎక్కువ మందిలో కనిపిస్తుంది.. అలాంటి వారందరూ ప్రత్యేకించి వాకింగ్ ఎంత సమయం చేయాలి..ఎంత దూరం నడవాలి అనే అంశంపై దృష్టి పెడుతున్నారు. ఇలాంటి టైంలో రోజూ10వేల అడుగులువేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమని డాక్టర్లు చెబుతున్నారు. అయితే ఉద్యోగం చేసేవారికి ఇది సాధ్యమా..? అంటే 9టూ5 ఉద్యోగంలో కూడా ఇది సాధ్యమే..లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడే కొన్ని సులభమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

9టూ 5 ఉద్యోగాలు ఉన్న చాలా మంది ప్రజలు కూర్చొని పని చేస్తుంటారు. అందులో వారు తమ డెస్క్‌ల నుండి పని చేస్తారు. కొన్నిసార్లు పనిభారం పెరుగుతుంది. ఇది వ్యాయామం లేదా శారీరక శ్రమ చేయడం సాధ్యం కాదు. దీంతో రోజువారీ 10వేల అడుగుల లక్ష్యాన్ని సాధించడం ఓ కలగా మిగులుతుంది.

ప్రతిరోజూ ఆరోగ్యానికి అవసరమైన అడుగులు, అవసరమైన శారీరక శ్రమ చేయడం చాలా ముఖ్యం. అయితే 9 టూ5 పని జాబ్ లో ఉన్నా కూడా మీ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడే కొన్ని సులభమైన మార్గాలు చూద్దాం.

ఎక్కువసేపు కూర్చోవడంతో శారీరక శ్రమ స్థాయిలు బాగా తగ్గుతాయి. అందుకే నిలబడి నడవడానికి ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. అది ఒక గ్లాసు నీరు త్రాగడం కావచ్చు.. కాళ్ళు చాచడం లేదా టాయిలెట్‌కి నడక వంటివి కావచ్చు.. ప్రతి గంటకు 3%-%5 నిమిషాల నడక కూడా రోజు చివరి నాటికి మీ లక్ష్యాన్ని నెరవేర్చవచ్చు.

నిరంతరం స్క్రీన్-షేరింగ్ అవసరం లేని ఫోన్ కాల్స్ లేదా వర్చువల్ మీటింగులలో ఉంటే మీ వర్క్‌స్పేస్ లేదా కారిడార్‌లో నడవడానికి సమయాన్ని ఉపయోగించుకోవాలి. ఇది మీ పనిని ప్రభావితం చేయకుండా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది.

**మెట్లను ఎంచుకోండి**

లిఫ్ట్ కి బదులుగా మెట్లు ఎక్కడం వల్ల కేలరీలు బర్న్ అవుతాయి.రోజువారీ అడుగుల కూడా పెరుగుతాయి. మీ కార్యాలయం ఎత్తైన అంతస్తులో ఉంటే కొంత నడిచి వెళ్లి మిగిలిన సమయం కోసం లిఫ్ట్ తీసుకోవచ్చు.

**భోజన విరామ సమయంలో నడవండి**

మొత్తం భోజన విరామాన్ని మీ డెస్క్ దగ్గర లేదా క్యాంటిన్ లో గడపడానికి బదులుగా 10%-%15 నిమిషాలు బయట నడవడానికి కేటాయించాలి. ఇది మీ అడుగులను పెంచడమే కాకుండా మీ దృష్టి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**సాయంత్రం నడకతో..**

మీ 10వేల అడుగుల లక్ష్యాన్ని అప్పటికీ చేరుకోలేకపోతే..మిగిలిన దశలను పూర్తి చేయడానికి సాయంత్రం నడక మంచి మార్గం. రాత్రి భోజనం తర్వాత నడవడం కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది .మీకు విశ్రాంతినిస్తుంది. దీన్ని రోజువారీ దినచర్యగా చేసుకోవడం వల్ల మీ 10వేల -అడుగుల లక్ష్యాన్ని చేరుకోవడంలో కూడా మీకు సహాయపడుతుంది.

## వామ్మో.. ఇంత డబ్బే..! దొంగ నోట్లు కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో దొరికిన 12 కోట్ల ఒరిజినల్ క్యాష్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఫొటో చూడగానే అమ్మో.. అమ్మో.. ఇదంతా ఒరిజినల్ క్యాషేనా.. అని ఆశ్చర్యపోతున్నారా..? అస్సలు ఎలాంటి డౌటనుమానం మీకు అక్కర్లేదు. ఇదంతా ఒరిజినల్ కరెన్సీనే. 5 వందల రూపాయల నోట్ల కట్టలే. ఐదు కాదు.. పది కాదు.. ఏకంగా 12 కోట్ల ఇండియన్ కరెన్సీ ఇది. కర్ణాటకలో ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యేకు సంబంధించిన 30 చోట్ల ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ చేసిన తనిఖీల్లో కోట్ల కొద్దీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఇల్లీగల్ ఆన్ లైన్, ఆఫ్ లైన్ బెట్టింగ్ కేసులో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్రను ఈడీ అరెస్ట్ చేసింది. సిక్కింలోని గ్యాంగ్ టక్?లో ఎమ్మెల్యే దొరికిపోయాడు.

ఈ ఎమ్మెల్యే, ఆయన సన్నిహితుల ఇళ్లలో తనిఖీలు చేసిన ఈడీ అధికారులు 12 కోట్ల డబ్బు, 6 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, 10 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు లగ్జరీ కార్లను సీజ్ చేశారు. ఈ 12 కోట్ల డబ్బులో ఒక కోటి వరకూ ఫారెన్ కరెన్సీ కూడా ఉండటంతో అధికారులు విస్తుపోయారు. ఈ కేసులో 17 బ్యాంకు అకౌంట్లను, రెండు బ్యాంకు లాకర్లను కూడా ఈడీ ఫ్రీజ్ చేసింది. ఎమ్మెల్యే వీరేంద్ర సోదరుడు కేసీ నాగరాజ్, అతని కొడుకు ఎన్ రాజ్ పేరిట ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను కూడా ఈడీ అధికారులు సీజ్ చేశారు. కేసీ తిప్పేస్వామి, పృథ్వీ ఎన్ రాజ్ దుబాయ్ నుంచి ఈ ఆన్ లైన్ గేమింగ్ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు ఈడీ గుర్తించింది.

ఎమ్మెల్యే ఈ కేసులో నేరుగా ఇన్వాల్వ్ అయినట్లు ఈడీ విచారణలో వెల్లడైంది. ఎమ్మెల్యే వీరేంద్రను అరెస్ట్ చేసి ప్రొసీడింగ్స్ ప్రకారం.. తొలుత గ్యాంగ్ టక్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. ఒక్క బెట్టింగ్ వ్యవహారమే కాదు గోవాలో సదరు ఎమ్మెల్యేకు ఐదు క్యాసినోలు కూడా ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. King567, Raja567, Puppy s003, Rathna Gaming పేర్లతో ఆన్ లైన్ బెట్టింగ్ సైట్స్ ను ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర నడిపిస్తున్నట్లు ఈడీ తనిఖీల్లో వెల్లడైంది. దుబాయ్ లో తన సోదరుడు కేసీ తిప్పేస్వామి ఎమ్మెల్యేకు చెందిన Diamond Softech, TRS Technologies, Prime9Technologies చూసుకుంటున్నాడు. ఈ మూడూ కూడా గేమింగ్ బిజినెస్?కు చెందిన కాల్ సెంటర్లుగా దర్యాప్తులో తేలింది.

# నా బిడ్డను చంపిన హంతకుడ్ని ఉరి తీయాలి: పోలీస్ స్టేషన్ ముందు సహస్ర తల్లిదండ్రుల ఆందోళన






**హైదరాబాద్ పెన్ పవర్:** కూకట్?పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. నా బిడ్డను చంపిన హంతకుడ్ని ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ, వారి బంధువులు పీఎస్ ముందు ఆందోళనకు దిగారు. క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిందంటూ పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. పోలీస్ డౌన్ డౌన్ అంటూ పోలీసులకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. సహస్రను చంపిన బాలుడిని తమకు అప్పగించాలని, తన కూతుర్ని హత్య చేసినట్లు నిందితుడుని శిక్షించాలని డిమాండ్ చేశారు. తన బిడ్డను దారుణంగా హత్య చేసిన నిందితుడ్ని ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.

బంధువులు, స్థానికులతో కలిసి కూకట్?పల్లి పీఎస్ ముందు సహస్ర తల్లిదండ్రులు ఆందోళనకు దిగడంతో ముంబై హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. కిలో మీటర్ల మేర వాహనాలు ముందుకు కదలేని పరిస్థితి హైవే పై నెలకొంది. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాల రద్దీని క్లియర్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి బాలిక హత్య కేసు మిస్టరీ వీడిన సంగతి తెలిసిందే. ఆమెను పక్కింట్లో ఉండే పదో తరగతి బాలుడే హత్య చేసినట్టు తేలింది. చోరీ చేయడం కోసం సహస్ర ఇంటికి వెళ్లిన నిందితుడు.. తనను చూసిందనే కారణంతో బాలికను దారుణంగా హత్య చేశాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగతనం ఎలా చేయాలి? తర్వాత ఎలా ఇంటికి తిరిగి రావాలి? అని నిందితుడు ముందే ఓ పేపర్‌పై రాసుకున్నాడు. దొంగతనం చేసి వచ్చేప్పుడు ఆ ఇంట్లో గ్యాస్? ఆన్?చేసి రావాలని అనుకున్నాడు. దీని వల్ల ఫైర్?యాక్సిడెంట్?జరిగి అంతా కాలిపోతుందని భావించాడు.

ప్లాన్?లో భాగంగా తనకు నచ్చిన బ్యాట్ కోసమే బాలిక ఇంటికి నిందితుడు వెళ్లాడు. ఎన్నిసార్లు అడిగినా డబ్బు గురించి విచారణలో నిందితుడు చెప్పడం లేదు. బ్యాట్ తీసుకొని వెళ్తుండగా దొంగ దొంగ అని అరుస్తూ బాలిక అతనిని అడ్డుకుంది. పారిపోయేందుకు నిందితుడు ప్రయత్నించాడు. నిందితుడి చొక్కాను పట్టుకుని బయటకు పోనివ్వకుండా బాలిక అడ్డగించింది. దీంతో బాలికను అతను నెట్టేశాడు. ఆమె మంచంపై పడిపోయింది. ఆ తర్వాత విచక్షణారహితంగా కత్తితో పొడిచి నిందితుడు భవనం పైన ఉన్న పిట్టగోడ దూకి పారిపోయాడు. విచారణలో నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. పోలీసుల తనిఖీల్లో నిందితుడి లేఖ, కత్తి దొరికింది. స్పెషల్ ఫోరెన్సిక్ టీం నిందితుడిని గుర్తించింది.

## లిక్కర్ స్కాం కేసులో..మాజీ సీఎం కొడుక్కి14 రోజులు రిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** లిక్కర్ స్కాం కేసులో చత్తీస్ గఢ్ మాజీ సీఎం భూపేశ్ బాఘేల్ కుమారుడు చైతన్య భాఘేల్ ను 14రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపింది రాయ్ పూర్ కోర్టు. ఐదు రోజుల ఈడీ కస్టడీ విచారణ ముగిసిన తర్వాత కోర్టు చైతన్య భాఘేల్ కు ఆగస్టు 23నుంచి సెప్టెంబర్ 6 వరకు పద్నాలుగు రోజుల కస్టడీ విధించింది. చైతన్య బాఘేల్‌ను జూలై 18న %జుఐ% అరెస్టు చేసింది. ఈ కుంభకోణంతో రాష్ట్ర ఖజానాకు 2వేల161 కోట్లకు పైగా మోసం చేసిందని ఆరోపణలు ఉన్నాయి. లంచాల నెట్‌వర్క్, పుస్తకాల వెలుపల అమ్మకాలు,లైసెన్స్ తారుమారుతో కూడిన ఈ స్కామ్ వెనక చైతన్య బాఘేల్ ను ప్రధాన సూత్రధారిగా ఈడీ గుర్తించింది. ఈ కుంభకోణం ఛత్తీస్‌గఢ్ స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా జరిగిందని అనుకూలమైన మార్కెట్ యాక్సెస్ కోసం మద్యం డిస్టిలర్ల నుంచి లంచాలు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ దుకాణాల ద్వారా దేశీయ మద్యం చట్టవిరుద్ధంగా విక్రయించారని , నిర్దిష్ట కంపెనీల ప్రయోజనం కోసం విదేశీ మద్యం లైసెన్స్‌లను (%ఖీా-10ూా%) తారుమారు చేశారని %జుఐ% దర్యాప్తులో తేలింది.

ఈ కేసులో వ్యాపారవేత్త అన్వర్ ధేబర్, మాజీ అధికారి అనిల్ తుటేజా, మాజీ ఎక్సైజ్ మంత్రి కవాసి లఖ్మా వంటి అనేక మంది ప్రముఖుల పేర్లు కూడా ఉన్నాయి. ఈ స్కాంలో ముడుపులు అందుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు రూ. 205 కోట్ల విలువైన ఆస్తులను %జుఐ% అటాచ్ చేసింది.

## బయటపడిన సూర్యాపేట కానిస్టేబుల్ పెళ్లిళ్ల బాగోతం.. టెన్త్ క్లాస్ అమ్మాయితో నాలుగో పెళ్లి..!

**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యాపేట జిల్లా నడిగూడెం పోలీస్ స్టేషన్?లో విధులు నిర్వహిస్తున్న కృష్ణం రాజుపై సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్?లో 'పోక్సో కేసు' నమోదైంది. ఈ కానిస్టేబుల్ కృష్ణంరాజు నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడు. పెళ్లిళ్లు చేసుకున్న విషయం బయటకు చెపితే చంపేస్తానంటూ బాధితులను బెదిరించాడు. నాలుగోవ భార్యగా పదవ తరగతి చదువుతున్న బాలికను కానిస్టేబుల్ కృష్ణంరాజు పెళ్లి చేసుకున్నాడు. వారం రోజుల క్రితం కానిస్టేబుల్ కృష్ణంరాజు?ను జిల్లా ఎస్పీ నరసింహ సస్పెండ్ చేశారు.సూర్యాపేట జిల్లా పరిధిలో ఇటీవల కొందరు ఖాకీల తీరు వివాదాస్పదంగా మారింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన వృత్తిలో కొనసాగుతూ కొందరు ఖాకీలు దిగజారి ప్రవర్తిస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సూర్యాపేట జిల్లా నూతనకల్ పాత ఎస్ఐ ప్రవీణ్ కుమార్?పై ఇటీవల మరోసారి వేటు పడిన సంగతి తెలిసిందే. ఓ మహిళా కానిస్టేబుల్?ను వేధిస్తున్నట్లు గతంలో ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ అనంతరం రేంజ్ ఆఫీసుకు ఐజీ అటాచ్ చేశారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో స్పెషల్ టీంతో ఎంక్వయిరీ చేయించారు. మహిళా కానిస్టేబుల్?పై ఎస్ఐ ప్రవీణ్ కుమార్ వేధింపులు నిజమే అని తేలడంతో పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది. ఎస్సైని సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. మహిళలపై అగౌరవంగా ప్రవర్తిస్తే ఎవరైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలోనూ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ పై అనేక ఆరోపణలు, సస్పెన్షన్ లు ఉన్నాయి. అయినా తన ప్రవర్తన మార్చుకోకపోవడంతో ఎస్ఐ విచారణ జరిపిన ఉన్నతాధికారులు మరోసారి వేటు పడింది.

# ప్రెగ్నెంట్ లేడీస్ పారాసెటమాల్ వాడితే ఇంత డేంజరా..? పిల్లలు అలా పుడతారా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** పారాసెటమాల్?గా పాపులర్ అయిన ఎసిటమైనోఫెన్ గురించి హార్వర్డ్ నిపుణులు ఒక కీలక విషయాన్ని బయటపెట్టారు. జ్వరం, ఒళ్లు నొప్పులకు మన దేశంలో విపరీతంగా వినియోగంలో ఉన్న పారాసిటమల్?ను గర్భం దాల్చిన మహిళలు వాడటం అంత మంచిది కాదని మౌంట్ సినై అండ్ హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచంలోనే మోస్ట్ పాపులర్ పెయిన్ కిల్లర్ డ్రగ్ అయిన పారాసిటమల్?ను గర్భిణిలు వాడటం వల్ల వారికి పుట్టే చిన్నారులు ఆటిజంతో పాటు అటెన్షన్ డెఫ్లిక్ట్?హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (%ూఊఐఎఐ%) బారిన పడుతున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. మొత్తం లక్ష మందిపై అధ్యయనం చేశారు. గతంలో చేసిన 46 పరిశోధనలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత పిల్లల్లో ఆటిజం సమస్యకు తల్లులు గర్భంతో ఉన్నప్పుడు పారాసిటమల్ వాడటం కూడా ఒక కారణమని హార్వర్డ్ నిపుణులు ఒక నిర్ధారణకు వచ్చారు.గర్భం దాల్చిన మూడు నెలల లోపు పారాసిటమల్ వాడితే ఆటిజం ముప్పు ఎక్కువగా ఉందని తేలినట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. అయితే.. అలా అని గర్భిణులు పారాసిటమల్ వాడటం ఉన్నట్టుండి ఆపేయొద్దని కూడా వైద్యులు సూచించారు. గర్భంతో ఉన్న మహిళలు వైద్యుడిని సంప్రదించి మెడికేషన్ తీసుకోవాలని.. ఒళ్లు నొప్పులు, జ్వరంతో.. గర్భంతో ఉన్న మహిళ బాధపడితే కడుపులో ఉన్న బిడ్డకు కూడా హాని జరిగే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు.

జ్వరమొచ్చినా, తలనొచ్చినా.. ఒంట్లో కాస్త నలతగా అనిపించినా సరే డోలో 650 ట్యాబ్లెట్ మింగడం భారతీయులకు అలవాటుగా మారిందని ఇప్పటికే డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కరోనా తర్వాత డోలో వాడకం విపరీతంగా పెరిగిపోయింది. ఈ ట్యాబ్లెట్ అమ్మకాలు గతంలోకంటే రెట్టింపు అయినట్లు ఆ కంపెనీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, సాధారణ పరిస్థితుల్లో డోలో ప్రమాదకరం కాకపోయినప్పటికీ అతి వాడకం అనేక అనర్థాలకు దారితీసే అవకాశం ఉందని డాక్టర్లు హెచ్చరించారు. ఈ పెయిన్ కిల్లర్‌కు సంబంధించిన ఏ ట్లాబ్లెట్స్ ఎక్కువగా వాడినా దాని ప్రభావం కిడ్నీలపై పడుతుంది. ఈ మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో

కిడ్నీ సమస్యలు, డయాలసిస్ బాధితులు పెరుగుతున్నారు. వారిలో ఎక్కువ మంది పెయిన్ కిల్లర్స్ వాడటం వల్ల కిడ్నీ సమస్యల బారిన పడుతున్నారు.

# కూకట్ పల్లి ఘటనలో ఏం జరిగిందో.. పూస గుచ్చినట్లు వివరించిన సీపీ అవినాష్ మహంతి



**హైదరాబాద్ పెన్ పవర్:** కూకట్ పల్లిలో పదేళ్ల బాలికను హత్య చేసిన ఘటనలో నిందితుడి వివరాలను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రెస్ మీట్?లో వెల్లడించారు. నిందితుడికి క్రైమ్ సిరీస్?లు చూసే అలవాటు ఉందని ఆయన చెప్పారు. ఆగస్ట్ 18న కూకట్ పల్లిలో 10 ఏళ్ల బాలిక హత్య జరిగిందని, 14 ఏళ్ల బాలుడు హత్య చేశాడని సీపీ తెలిపారు. కేసు విచారణలో పోలీసులను నిందితుడు తప్పుదారి పట్టించాడని, పేపర్?లో రాసుకొని నెల క్రితమే నిందితుడు చోరీకి ప్లాన్ చేశాడని చెప్పారు. సీపీ వెల్లడించిన వివరాల ప్రకారం.. తనకు నచ్చిన బ్యాట్ కోసమే బాలిక ఇంటికి నిందితుడు వెళ్లాడు. ఎన్నిసార్లు అడిగినా డబ్బు గురించి విచారణలో నిందితుడు చెప్పడం లేదు.

బ్యాట్ తీసుకొని వెళ్తుండగా దొంగ దొంగ అని అరుస్తూ బాలిక అతనిని అడ్డుకుంది. పారిపోయేందుకు నిందితుడు ప్రయత్నించాడు. నిందితుడి చొక్కాను పట్టుకుని బయటకు పోనివ్వకుండా బాలిక అడ్డగించింది. దీంతో బాలికను అతను నెట్టేశాడు. ఆమె మంచంపై పడిపోయింది. ఆ తర్వాత విచక్షణారహితంగా కత్తితో పొడిచి నిందితుడు భవనం పైన ఉన్న పిట్టగోడ దూకి పారిపోయాడు. విచారణలో నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. పోలీసుల తనిఖీల్లో నిందితుడి లేఖ, కత్తి దొరికింది. స్పెషల్ ఫోరెన్సిక్ టీం నిందితుడిని గుర్తించింది. హైదరాబాద్లో సంచలనం సృష్టించిన కూకట్పల్లి బాలిక హత్య కేసు మిస్టరీ వీడిన సంగతి తెలిసిందే. ఆమెను పక్కింట్లో ఉండే పదో తరగతి బాలుడే హత్య చేసినట్టు తేలింది. చోరీ చేయడం కోసం సహస్ర ఇంటికి వెళ్లిన నిందితుడు.. తనను చూసిందనే కారణంతో ఆమెను దారుణంగా హత్య చేశాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగతనం ఎలా చేయాలి? తర్వాత ఎలా ఇంటికి తిరిగి రావాలి? అని నిందితుడు ముందే ఓ పేపర్పై రాసుకున్నాడు. దొంగతనం చేసి వచ్చేప్పుడు ఆ ఇంట్లో గ్యాస్? ఆన్?చేసి రావాలని అనుకున్నాడు. దీని వల్ల ఫైర్?యాక్సిడెంట్?జరిగి అంతా కాలిపోతుందని భావించాడు. పైగా హత్య జరిగిన రోజు అంగీపై రక్తపు మరకలు పడగా, వాటిని చూసిన నిందితుడి తల్లిదండ్రులు కూడా ఏమీ మాట్లాడలేదు. దీంతో విషయం బయటపడలేదు. విచారణలో భాగంగా పోలీసులు సహస్ర ఇంటికి వచ్చి వెళ్తున్నా సదరు బాలుడిపై ఏ మాత్రం అనుమానం రాలేదు. సీసీ కెమెరాల్లోనూ బయటి వాళ్లు వచ్చినట్టు ఎలాంటి ఆధారాలు కనిపించకపోవడంతో ఆ బిల్డింగులో ఉంటున్నవారి చుట్టూనే ఇన్వెస్టిగేషన్?నడిచింది. చివరకు ఆ బిల్డింగు చుట్టుపక్కల వారిని విచారిస్తుండగా బాలుడు మాట్లాడిన ఒక్క మాట అతడిపై అనుమానం కలిగేలా చేసింది. పోలీసులు తమదైన పద్ధతిలో విచారించగా అసలు విషయం బయటపడింది.

# తిరుమల వెనుక ఇంత చరిత్ర ఉందా ! హథీరాంజీ మఠానికి, శ్రీవారి ఆలయానికి ఉన్న సంబంధం ఏంటి..?

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల.. ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆలయం. అత్యంత ధనవంతమైన దేవస్థానం. ఇంతటి ప్రసిద్ధి, ఇంత ప్రాచుర్యం ఒక్క రోజులో రాలేదు. కొన్ని వందల ఏళ్లుగా వెలుగొందుతున్న శ్రీవారి ఆలయం వెనుక ఎంతో చరిత్ర, ఎన్నో స్థలపురాణాలు ఉన్నాయి. రాజుల పాలన నుంచి బ్రిటిష్ పాలకుల చేతుల్లోకి వెళ్లిన ఆలయం.. ఎలా తన సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోగలిగింది.. ఎలా కొనసాగిస్తూ వస్తోంది..? బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తిరుమల నిర్వహణలో ఏం చేసింది..? మహంతుల చేతుల్లోంచి పాలన ఎలా వేరుపడింది.. టీటీడీ పాలక మండలి ఏర్పాటు వెనుక ఉన్న చరిత్ర ఏమిటి..? హథీరాంజీ మఠానికీ, శ్రీవారి ఆలయానికి ఉన్న సంబంధం ఏంటి..? తిరుమల గురించి సమగ్రమైన ఈ విషయాలన్నీ తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.

ఆంధ్రప్రదేశ్లోని తిరుపతి జిల్లాలో శేషాచలం ఏడు కొండలపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం తిరుమల. కలియుగ వైకుంఠంగా పిలుస్తున్న ఈ ఆలయంలో శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరుడిగా కొలువై భక్తుల కోరికలను తీరుస్తాడని విశ్వాసం. బ్రిటిష్ ఈస్టిండియా పాలన నుంచి ప్రత్యే బోర్డుగా ఏర్పడే వరకు ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉంది.

19వ శతాబ్దంలో1817లో మద్రాసు ప్రభుత్వం ఏడవ రెగ్యులేషన్ ద్వారా శ్రీవారి ఆలయాన్ని ఉత్తర ఆర్కాట్ జిల్లా కలెక్టర్ నియంత్రణలోకి తెచ్చింది. 1821లో బ్రూస్ అనే బ్రిటిష్ అధికారి ఆలయ నిర్వహణ కోసం "బ్రూస్ కోడ్" నియమాలను రూపొందించారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆలయ పరిపాలనను 1843లో హథీరాంజీ మఠం మహంతులకు అప్పగించింది. అప్పటి నుంచి 1933 వరకు



మహంతుల పాలనలోనే ఆలయం విలసిల్లింది.

**టీటీడీ పాలక మండలి ఏర్పాటు:**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి స్వాతంత్ర్యం రాకముందే ఏర్పాటైంది. అంతకు ముందు మహంతుల పాలనలో ఉన్న ఆలయం.. ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం 1933లో టీటీడీకి పాలక మండలి వ్యవస్థ తీసుకుని రావడం వల్ల మహంతుల వ్యవస్థ ముగిసింది. దీంతో పాలనా వ్యవహారాలు అధికారుల చేతిలోకి వెళ్ళాయి. పాలనా వ్యవహారాలు మారినా, సుదీర్ఘకాలం తిరుమల, టీటీడీ వ్యవహారాలు పర్యవేక్షించిన మహంతులకు ప్రత్యేక గౌరవం ఈనాటికి కొనసాగుతోంది. అయితే తిరుమల ఆచార వ్యవహారాలలో మహంతుల పాత్ర ఏంటి..? హథీరాంజీ మఠానికి తిరుమల శ్రీవారి ఆలయానికి ఉన్న చారిత్రక నేపథ్యం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం..

**హథీరాంజీ మఠానికి, తిరుమల శ్రీవారి ఆలయానికి ఉన్న చరిత్ర:**

ఢిల్లీకి 40 కిలోమీటర్ల దూరంలోని క్రేడల్ క్రేల గ్రామంలో రామానంద మఠం ఉండేది. మఠం అధిపతి అభయ్ ఆనంద్ జీ శిష్యుడు హథీరాంజీ దేశయాత్రలో భాగంగా వెంకటాచలానికి చేరుకున్నాడనేది చరిత్ర . శ్రీవేంకటేశ్వరుడిని అయోధ్య రాముడి అంశగా భావించి, కొలుస్తూ ప్రసన్నం చేసుకునేవారంట. బావాజీ భక్తికి ముగ్ధుడైన శ్రీవారు నిత్యం ఆనందనిలయం దాటి ఆలయానికి సమీపంలోనే ఉన్న హథీరాంజీ బావాజీతో పాచికలాడుతూ, భక్తుడిని గెలిపించి, ఆనందపడేవారనే కథలు ఉన్నాయి.

తిరుమలలో శ్రీవారి పేరు తరువాత వినిపించే పేరు విశ్వక్ సేనుడు. టీటీడీ పాలనా వ్యవహారాలు మహంతుల చేతికి ఈస్టిండియా కంపెనీ అప్పగించినప్పటికీ.. ఆలయ నిత్యకలాపాల్లో లోటు లేకుండా చేశారు. అదే సమయంలో పాలనా పగ్గాలు చేతికి తీసుకున్న మహంతులు (హథీరాంజీ బాబా వారసులు) తమ పాలనకు విశ్వక్ సేనుడి అధికార ముద్ర (సీలు)ను వాడారు. మొదటి మహంత సేవాదాస్ కాలంలోనే శ్రీవారి పుష్కరిణిలో జలకేళీ మండపోత్సవం పేరిట తెప్పోత్సవం ప్రారంభించారు.

తిరుమల శ్రీవారికి మహంతు బాబాజీ పేరుతో సుప్రభాత సేవలో గోక్షీర నివేదన, నవనీత హారతి సమర్పించే ఆచారం ఇంకా కొనసాగుతూనే ఉంది. రోజూ వేకువజామున సుప్రభాత సమయంలో శ్రీవారికి సంప్రదాయ బద్ధంగా హారతి అందిస్తున్నారు.

**ఆణివార ఆస్థానం సంప్రదాయం వెనుక..**

వందల సంవత్సరాలు కాలంలో కలిసిపోయినా, తిరుమలలో మాత్రం ఆనాటి ఆచార వ్యవహారాలకు ఏమాత్రం భంగం వాటిల్లకుండా కొనసాగిస్తున్నారు. అందులో ఒకటి ఆణివార ఆస్థానం కార్యక్రమం. శాస్త్రోక్తంగా నిర్వహించడంలో టీటీడీ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. తిరుమలలో ఈ కార్యక్రమం నిర్వహించడం వెనుక పెద్ద కథే ఉంది.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఆర్కాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఈస్టిండియా కంపెనీ పాలన సాగించింది. దీంతో 1843 ఏప్రిల్ 21 నుంచి 1933 వరకు ఆలయ పాలన హథీరాంజీ మఠం మహంతుల పాలనలో సాగింది. తిరుమల ఆలయానికి మొదటి మహంతుగా1843 జూలై 10న మహంత్ సేవాదాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆణివార ఆస్థానం రోజే బ్రిటీషర్లు శ్రీవారి ఆలయ ఆస్తులు, ఆభరణాలు, ఉత్సవ మూర్తులు, ఉత్సవర్లకు ఊరేగింపులో వాడే వాహనాలు, నిత్య కైంకర్యాలకు వాడే పురాతన వస్తువులు, రికార్డులు, లెక్కల అప్పగింత జరిగింది.

ఈ విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ తరహా సమీక్ష జరిగేది. టీటీడీ పాలక మండలి ఏర్పడిన తరువాత ఇది కాస్తా వార్షిక బడ్జెట్ గా మారింది. కానీ, వందల ఏళ్ల నాటి సంస్కృతీ, సంప్రదాయాలు మాత్రం ఆచరిస్తూనే, ఆ నాటి చరిత్ర మరుగున పడకుండా, మహంతుల పరిపాలనా కాలం నాటి పద్ధతుల్లోనే శ్రీవారికి ఆణివార ఆస్థానం ద్వారా లెక్కలు నివేదించడం అనే సంప్రదాయాన్ని నేటికి కొనసాగిస్తున్నారు.